క్లుప్తంగా

నూతన కార్యవర్గం


బాలకిషన్

ముస్తాబాద్: పట్టణ పద్మశాలీ సేవా సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. అధ్యక్షుడిగా తడుక బాలకిషన్, ఉపాధ్యక్షులుగా గౌడ మల్లేశ్, ఎనగందుల దశరథం, ప్రధాన కార్యదర్శిగా దొంత బాలరాజు, కార్యదర్శులుగా బిట్ల దేవానందం, బండారి శ్రీకాంత్, కోశాధికారులుగా గౌడ కృష్ణహరి, శ్రీరామ్ మనోహర్, కార్యవర్గ సభ్యులుగా సహదేవ్, మెరుగు భూమేశ్, గౌడ మల్లేశం, మారెల్లి శ్రీను, దొంత శ్రీను, తడక ప్రభాకర్, బిట్ల సంతోష్, అరుణ్ ఎన్నికయ్యారు.

సన్మానం



సిరిసిల్లటౌన్: ఆర్టీసీలో ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు డ్రైవర్లను సన్మానించారు. రిటైర్డ్ డ్రైవర్లు కే.ఎస్.రెడ్డి, బి. రఘుపతి, డి. రాజేశ్వర్ సేవలను సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాశ్‌రావు కొనియాడారు. కార్యక్రమంలో సిబ్బంది రాజేందర్‌రెడ్డి, నక్క శ్రీనివాస్, వర్జిలాల్, బాపిరెడ్డి, సత్య, రాంరెడ్డి, కిసన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఐకి..



సిరిసిల్లక్రైం: మున్సిపల్ పరిధిలోని 17వ బెటాలియన్‌లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వై. నారాయణ సోమవారం ఉద్యోగ విరమణ పొందగా బెటాలియన్ కమాండెంట్ ఎంఐ సురేశ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, ఆర్ఐ, ఆర్ఎస్ఐ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


తిమ్మాపూర్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల తిమ్మాపూర్‌లో ప్రభుత్వం సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామంలోని పశువైద్యశాల నుంచి సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5లక్షలు మంజూరు చేసింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండు శ్రీనివాస్, సత్యనారాయణ, వరద బాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక


ఎన్నికైన కమిటీ సభ్యులు

వీర్నపల్లి: మండలకేంద్రంలోని శ్రీ కల్యాణ సీతారామాంజనేయ ఆలయ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గరిపల్లి దేవరాజు, ఉపాధ్యక్షుడిగా భూత చిన్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సామల హమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా వీటూరి సతీష్, కోశాధికారిగా నేరల్ల కృష్ణ హరిని కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈనెల 6న శ్రీరామనవమిని వైభవంగా నిర్వహిస్తామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గడ్డం దేవయ్య, మాదుగుల మల్లేశం, నూతన కమిటీ సభ్యులు గుగులోతు తిరుపతి, జక్కుల నరేశ్, తౌటు అజయ్, గుమ్మడి రాజేశం, దేశరాజు కుమార్, మద్దివేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్‌కు చెందిన లంబ శ్రీనివాస్ పది రోజుల క్రితం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడి తల్లి లంబ బాలవ్వ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. లంబ శ్రీనివాస్ భార్య సవిత ఇటీవల టీచర్ ఉద్యోగానికి ఎంపికైంది. కామారెడ్డిలో ఉద్యోగం చేస్తుండడంతో వచ్చిపోవడం ఇబ్బందిగా ఉందని, అక్కడికే వెళ్దామన్న విషయంలో భార్య భర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఈ విషయంలోనే తన కొడుకు శ్రీనివాస్ క్రిమిసంహారక మందు తాగాడని, అతని మృతి విషయంలో ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా రంజాన్ వేడుకలు


గంభీరావుపేట: ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ


చందుర్తి : ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వేములవాడ/వేములవాడ అర్బన్/వేములవాడ రూరల్/చందుర్తి/గంభీరావుపేట/బోయినపల్లి/ఇల్లంతకుంట/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/తంగళ్లపల్లి/ముస్తాబాద్/రుద్రంగి/వీర్నపల్లి: రంజాన్ వేడుకలను జిల్లావ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెల రోజులుగా పవిత్ర ఉపవాసాలు ఆచరించి సోమవారం ఉపవాస దీక్షలు విరమించారు. మతగురువులు మహ్మద్ ప్రవక్త సందేశం ఇచ్చారు. ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.


బోయినపల్లి: ముస్లింలతో ఎమ్మెల్యే సత్యం


వేములవాడ రూరల్: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


తంగళ్లపల్లి : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు


కోనరావుపేట: బావుసాయిపేటలో..


ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై ఎల్లయ్య గౌడ్


వేములవాడలో..


ఎల్లారెడ్డిపేటలో..


ఇల్లంతకుంటలో..


ముస్తాబాద్: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

రైతుల ఆర్థికాభివృద్ధికే సహకార సంఘాలు


మాట్లాడుతున్న చైర్మన్ రాంమోహన్‌రావు

కోనరావుపేట: రైతుల ఆర్థికాభివృద్ధికే సహకార సంఘాలు పనిచేస్తున్నాయని సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు అన్నారు. మండలంలోని కొలనూర్ సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సింగిల్‌విండో ద్వారా రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామన్నారు. ఐదేళ్లలో సంఘం స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేశామన్నారు. సంఘాన్ని ఆన్‌లైన్ చేసి రైతులకు ఆన్‌లైన్ సేవలను అందిస్తున్నామన్నారు. ఇటీవల నియామకమైన ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశవేని మహేశ్, డైరెక్టర్లు జలగం సాయికిరణ్, గరుగుల నాగిరెడ్డి, సత్యనారాయణరావు, ఇప్ప రాములు, జవ్వాజి దేవయ్య, ఉత్తెం అంజయ్య, సీఈవో గాజుల రాజేశం, అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని హరిదాస్‌నగర్ శివారులో ఆటో, బైక్ ఢీకొన్న ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. నారాయణపూర్ గ్రామానికి చెందిన యువకులు ఎస్‌కే.అవీజ్, ఎస్‌కే.అఫ్రోజ్ రంజాన్ పండుగ కోసం కొత్త బట్టలు కొనుగోలు చేసేందుకు ఆదివారం రాత్రి స్కూటీపై సిరిసిల్ల వెళ్తున్నారు. హరిదాస్‌నగర్ శివారులో ఎదురెదురుగా వస్తున్న ఆటో, స్కూటీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై అవీజ్ తండ్రి సమద్ ఫిర్యాదుతో ఆటో డ్రైవర్ అనరాసి దుర్గయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతివేగంగా, రాంగ్‌రూట్‌లో వచ్చి స్కూటీని ఢీకొట్టినట్లు యువకుడి తండ్రి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

చందుర్తి: బైక్‌ను వెనుక నుంచి కారు ఢీకొన్న సంఘటనలో మండలకేంద్రానికి చెందిన ముగ్గురు సోమవారం తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన ప్రకారం ... మండలకేంద్రానికి చెందిన చింతపల్లి వెంకటేశం తల్లి సరోజన (68) కూతురు నిత్యతో బైక్‌పై వెళ్తుండగా మండలకేంద్రం శివారులోని పెట్రోల్ బంక్ సమీపంలో కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో సరోజనకు తీవ్రగాయాలు కాగా అపస్మారక స్థితిలో వెళ్లింది. నిత్య, వెంకటేశంకు తీవ్ర గాయాలుకాగా చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఆస్పత్రికి తరలించారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

కోనరావుపేట: మండలంలోని మల్కపేటలో శ్రీ రాజరాజేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బొల్లారం తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పయ్యావుల దేవదాస్, జవ్వాజి అంజయ్య, వేల్పుల తిరుపతి, ఇప్పపూల గణేశ్, ఎక్కల్‌దేవి జలేంధర్,బట్టం మల్లయ్య, పాకాల అంజయ్య, చారి, జవ్వాజి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడ్ ఎప్పుడో ?

- ఏడాదిన్నర క్రితం ట్రాన్స్‌కోకు ప్రతిపాదనలు
- విద్యుత్ అధిక లోడ్‌తో ఇబ్బందులు
- కెపాసిటీ పెంచితే నాణ్యమైన విద్యుత్


బోయినపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్

బోయినపల్లి: విద్యుత్ సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడ్ కోసం ఏడాదిన్నరగా ఎదురుచూపులు తప్పడం లేదు. సిరిసిల్ల సెస్ పరిధిలోని బోయినపల్లి, జిల్లెల్ల 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల సామర్థ్యం పెంచేందుకు సెస్ పాలకవర్గం ద్వారా ట్రాన్స్‌కో సీఎండీకి పంపిన ప్రతిపాదనలకు మోక్షం లభించడం లేదు. రెండు సబ్‌స్టేషన్ల విద్యుత్ సామర్థ్యం 33– 11 నుంచి 132–33 కేవీకి అప్‌గ్రేడ్ అయితే ఆయా మండలాల్లో ఉన్న ఇతర సబ్‌స్టేషన్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే వీలుంది. బోయినపల్లి, జిల్లెల్ల సబ్‌స్టేషన్లకు 33 –11 కేవీ విద్యుత్ సరఫరా కావడంతో నాణ్యమైన విద్యుత్‌సేవలు అందక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.


మండలంలో ఆరు విద్యుత్ స్తంభాలు

మండలంలో 23 గ్రామాలుండగా ఆరు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వేములవాడ మండలం మల్లారం 132–33 కేవీ సబ్‌స్టేషన్ 33 కేవీ ద్వారా బోయినపల్లి, విలాసాగర్, వెంకట్రావుపల్లి 33–11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లకు, కోరెం, స్తంభంపల్లి, మల్కాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్లకు కొడిమ్యాల మండలం పూడూర్ 132–33 కేవీ సబ్‌స్టేషన్ 33 కేవీ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోంది. మండలానికి అటు మల్లారం, ఇటు కొడిమ్యాల సబ్‌స్టేషన్లు సుమారు 20 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉంటాయి. దీంతో విద్యుత్ సరఫరా చేస్తే బ్రేక్ డౌన్ అయినపుడు ఇబ్బంది పడుతున్నట్లు సెస్ సిబ్బంది తెలుపుతున్నారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల 33–11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో అన్ని కేటగిరిలవి కలిపి సుమారు 30 వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇక్కడికి ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి, సిరిసిల్ల పెద్దూర్ 132–33 కేవీ సబ్‌స్టేషన్ల నుంచి 33 కేవీ విద్యుత్ సరఫరా చేస్తున్నారు.

ట్రాన్స్‌కోకు ప్రతిపాదనలు

విద్యుత్ అప్‌గ్రేడ్‌పై గతంలో సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు దృష్టిసారించారు. 33–11 కేవీ ఉన్న బోయినపల్లి, జిల్లెల్ల సబ్‌స్టేషన్ల విద్యుత్ సామర్థ్యం 132–33 కేవీ కెపాసిటీ పెంచేందుకు ట్రాన్స్‌కో సీఎండీకి ఏడాదిన్నర క్రితం ప్రతిపాదనలు పంపారు. అప్పటి విద్యుత్ శాఖ మంత్రి, సీఎండీని ప్రత్యేకంగా కలిశారు. ప్రభుత్వం మారడంతో అప్‌గ్రేడ్ విషయం ముందుకు కదలడం లేదు. బోయినపల్లి సబ్‌స్టేషన్‌కు ఐదెకరాల మేర స్థలం ఉంది. 33–11 కేవీ సామర్థ్యం ఉన్న బోయినపల్లి, జిల్లెల్ల సబ్‌స్టేషన్ల కెపాసిటీ 132–33 కేవీకి పెంచితే విద్యుత్ సరఫరా జరిగి వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందుతుంది.


తరచూ అంతరాయం



వేసవిలో తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతోంది. బోయినపల్లి సబ్‌స్టేషన్‌కు వేములవాడ మండలం మల్లారం నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుంది. దూరభారంతో నాణ్యమైన విద్యుత్ అందడం లేదు. బోయినపల్లి సబ్‌స్టేషన్‌ను 132–33 కేవీ సామర్థ్యానికి పెంచితే విద్యుత్ అంతరాయం ఉండదు.

– నిమ్మ శ్రీనివాసరెడ్డి, రైతు, దేశాయిపల్లి


24వేల విద్యుత్ కనెక్షన్లు



మండలంలో 23 గ్రామాలుండగా, ఆరు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. కొడిమ్యాల మండలం నల్లగొండ, తిప్పాయిపల్లి గ్రామాలకు సైతం మల్కాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచే విద్యుత్ సరఫరా అవుతుంది. మండలంలో డొమాస్టిక్, కమర్షియల్, ఇండస్ట్రీస్, వీధిలైట్లు తదితర కనెక్షన్లు సుమారు 24 వేల వరకు ఉన్నాయి.

–ప్రశాంత్, సెస్, ఏఈబోయినపల్లి

ప్రతిపాదనలు పంపించాం



మండలానికి వేములవాడ మండలం మల్లారం ఫీడర్ నుంచి, కొడిమ్యాల మండలం పూడూర్ ఫీడర్ల నుంచి విద్యుత్ సరఫరా అవుతుంది. దీంతో బ్రేక్ డౌన్ అయినపుడు సమస్య ఏర్పడుతోంది. బోయినపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ సామర్థ్యం 132–33 కేవీ కెపాసిటీకి పెంచాలని ట్రాన్స్‌కో సీఎండీ దృష్టికెళ్లాం.

–కొట్టిపెల్లి సుధాకర్, సెస్‌డైరెక్టర్, బోయినపల్లి



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం శివారులోని వీర్నపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు పక్కన పాతబావి ప్రమాదకరంగా మారింది. ఆర్అండ్‌బీ అధికారులు కనీసం రక్షణ చర్యలు చేపట్టడం లేదు. దీంతో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులు తరచూ ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని బావిని పూడ్చివేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : కిరణ్, ఆర్అండ్‌బీ ఏఈఈ, సెల్ నంబర్: 9440818864

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


ఓమౌజయ గురువు ఆశీర్వాదం తీసుకుంటున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఓమౌజయ మహాగురువు అన్నారు. మండలంలోని వెంకటాపూర్ శివారులో ఓమౌజయ ఉర్జీశా నిలయంలో చేపట్టిన మహా చండీ యజ్ఞం సోమవారం ముగిసింది. చివరి రోజు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ హోమాజయ గురువు ఆశీర్వాదం తీసుకోగా విప్‌కు చిత్రపటం అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు మేండే శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు వంగ గిరిధర్‌రెడ్డి, గడ్డం నర్సయ్య, దేవయ్య, మల్లారెడ్డి, దేవయ్య, గంట బుచ్చాగౌడ్, రవి, బాల్‌రెడ్డి, నందికిషన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

విప్‌కు ఆహ్వానపత్రిక అందజేత

రాచర్లగొల్లపల్లి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆలయ ప్రధాన అర్చకుడు బుగ్గ వాసుశర్మ, రెడ్డి సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 2నుంచి 4వరకు వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు గోగూరి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రాల చంద్రామోహన్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

వేములవాడ: క్రీడలు స్నేహభావం పెంపొందుతుందని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేష జిల్లా ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన రాజన్న ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు ఈనెల 6 వరకు జరుగుతాయని ఆర్గనైజింగ్ చైర్మన్ శ్రీనివాస్, సెక్రటరీ అభినయ్ తెలిపారు.

ప్రత్యేక పూజలు

కోనరావుపేట: మండలకేంద్రంలోని కొండ మైసమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి, నాయకులు నందూగౌడ్, శంకర్‌గౌడ్, మాజీ సర్పంచులు గోపు పర్శయ్య, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


ముస్తాబాద్‌లో ..

ఇల్లంతకుంట: నియోజకవర్గంలోని బెజ్జంకి మండలానికి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ వ్యవసాయ కళాశాల మంజూరుపై కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం మండలకేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్లు, నాయకులు చిట్టి ఆనంద రెడ్డి, కే భాస్కర్ రెడ్డి, బాలపోచయ్య, పాశం రాజేందర్ రెడ్డి, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి గోర్‌బోలీ భాష(లంబాడ)ను లిపి రూపంలో రాజ్యాంగంలో పొందుపర్చాలని చేసిన తీర్మానం హర్షనీయమని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ నాయక్ అన్నారు. సీఎం రేవంత్ చిత్రపటానికి సోమవారం గిరిజనులు క్షీరాభిషేకం చేశారు. గిరిజన సంఘం మండల అధ్యక్షుడు గోవర్ధన్‌నాయక్, నర్సింలు, దేవేందర్‌నాయక్, ముణ్యానాయక్, చందు, గురుబాబు, తదితరులున్నారు.

దవాఖానాకు వెళ్లేదెలా ?



గంభీరావుపేట: మండలలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట పంట కాలువ అడ్డంకిగా మారింది. ఆసుపత్రికి వచ్చేవారు లోపలికి వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ 108 వాహనం, ద్విచక్ర వాహనం ఆసుపత్రిలోకి వెళ్లే పరిస్థితి లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో రోగులకు తిప్పలు తప్పడం లేదు. పంట కాలువలో పైపు వేయడం, లేదా స్లాబ్ వేస్తే ఆస్పత్రికి వెళ్లేందుకు తిప్పలు తప్పుతాయని ప్రజలు కోరుతున్నారు